కర్నూలు | నంద్యాల వార్త

8 మార్చి , 2025 శనివారం పేజీలు 4

రాష్ట్ర బడ్జెట్ డొల్లతనాన్ని బయటిపెట్టిన వైసీపీ: కాటసాని

కల్లూరు, మార్చి 7, ప్రభాతవార్తః చంద్రబాబు ప్రవేశపెట్టిన బడ్జెట్ బండారాన్ని, ఇచ్చిన హామీలను, మోసం చేస్తున్న తీరును ఎండగట్టిన వైఎస్సార్‌సీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. తాను లెవనెత్తిన ప్రతిఅంశానికి పక్కా ఆధారాలతో చూపించారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తన స్వగృహంలో విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి వేసిన ప్రశ్నలకు, బడ్జెట్‌లో డొల్లతనాన్ని ప్రజలను మోసంచేసే విధానాలను ఎండగడుతూ ఆయన ప్రస్తావించిన అంశాలకు ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఏవరునిర్మాణాత్మకంగా స్పందించడం లేదన్నారు. రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా సూపర్-6, ఆ సూపర్-7 సంగతేంటి? మేనిఫెస్టోలో పెట్టిన 143 హామిల సంగతేంటని అడిగితే సమాధానం లేదన్నారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు, నిరుద్యోగ భృతి రూ.3 వేలు, రైతులను పూర్తిగా విస్మరించడం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్ళకే పెన్షన్ ఎక్కడ అన్నారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన ఆదాయం ఇసుక, మద్యం చంద్రబాబు, ఆయన మనుష్యుల జేబులోకి వెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి పదవతరగతిలో పాస్ కావాలి

-జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

కర్నూలు విద్య, మార్చి 7, ప్రభాతవార్తః ప్రతి విద్యార్థి పదవతరగతిలో ప్రతి విద్యార్థి పాస్ కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా విద్యార్థులను ప్రోత్సహించారు. శుక్రవారం స్థానిక ఎస్ఎపీ క్యాంపులోని నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్నభోజనం తనిఖీచేయడంతో పాటు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యే విధంగా టీప్స్ నేర్పించారు. తొలుత కలెక్టర్ పదవతరగతిలో గణితం బోధిస్తున్న సబ్జెక్టు టీచర్‌తో మాట్లాడారు. పదవతరగతి విద్యార్థులు ఎంత మంది ఉన్నారు. ఎంతమంది హాజరయ్యారని గణిత సబ్జెక్టు టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. పబ్లిక్ పరీక్షల్లో మ్యాథ్స్ సబ్జెక్టులో ఏవిధంగా గుర్తుపెట్టుకోవాలి, మ్యాథ్స్‌లోని సమస్యలను ఏవిధంగా సులభంగా పరిష్కరించాలో చిట్కాలు నేర్పిస్తున్నారా అని కలెక్టర్ గణిత సబ్జెక్టు టీచర్‌ను అరాతీశారు. అనంతరం కలెక్టరు పదవతరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థి దశలో పదవతరగతి చాల కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. బాగ చదువుకొని పదవతరగతిలో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం టీచర్లతో ఎంతమంది టీచర్లు ఉన్నారు? ఎంత మంది విద్యార్థులు పదవతరగతి రాస్తున్నారు? ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టర్ హెచ్ఎంను ఆరాతీశారు. అనంతరం మధ్యాహ్నభోజనం కలెక్టర్ తనిఖీచేసి అన్నం వండడానికి ఫిల్టర్ వాటర్‌ను వినియోగించాలని అందువల్ల అన్నం నాణ్యతగా ఉంటుందని కలెక్టర్ హెచ్ఎంను అదేశించారు. గుడ్లను పరిశీలించి గుడ్ల సైజు చాల చిన్నగా ఉండడంతో గుడ్లను సప్లయి చేస్తున్న సంబంధిత ఏజేన్సీకి షోకాజ్ నోటీసు ఇవ్వాలని కలెక్టర్ డిఈఓను అదేశించారు. మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను అదేశించారు.

విశ్వవ్యాప్తం 'ఆమె'..!

- కీర్తిపతాకం..సర్వాంతర్యామి.. అన్నిరంగాల్లో అగ్రగామి..
- ఓర్పు..నేర్పు.. సహనం.. తెగువకు ఆమె చిరునామా..
- వనితా.. వందనం..
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కోసిగి, ప్రభాతవార్త :

"యత్ర నార్యంతు పూజ్యంతే..తత్ర దేవతా రమయంతే"..ఎక్కడ మహిళలు పూజింప బడతారో అక్కడ దేవతలు ఉంటారనేది పూర్వీకులు చెప్పిన మాట.. ఆ ప్రకారమే నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.. తమదైన శైలిలో ప్రతిభా పాఠవలు ప్రదర్శిస్తున్నారు..అయినా మహిళలు అనే చులకన భావం పలు రంగాల్లో వెంటాడుతోంది.. ఆకాశంలో సగం..కుటుంబమనే బండికి రెండు చక్రాల్లో మహిళ ఒకరు.. యుద్ధం నుంచి కరువు వరకు ఏ సంక్షోభమైనా ముందుగా ఇబ్బంది పడేది మహిళే.. అందరి కంటే ముందు లేచేది చివరిగా తినేది పడుకునేది మహిళలే..కుటుంబంలోనూ సమాజంలోనూ బహుముఖ పాత్ర పోషిస్తున్నది కూడా మహిళలే.. అది అభివృద్ధి చెందిన దేశమైనా నిరుపేద దేశమైనా ప్రపంచ వ్యాప్తంగా వారి పరిస్థితుల్లో పెద్దగా తేడా లేదనే వాస్తవాలను పలు అధ్యాయనాలు వెల్లడిస్తున్నాయి..

"ముదితల్ నేర్వగరాని విద్యలు లేవు"" అన్నట్లు ఇందుగల దందులేదనే కాకుండా నేడు స్త్రీలు అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఆడపిల్ల చదవడం, రాయడం అటుంచి బయటకు అడుగిడడమే గగనమైన స్థితి నుంచి నేడు గగన మార్గాన రయ్యిన సాగే విమానాలు, రాకెట్లు సైతం నియంత్రించే ఆధునిక స్థాయికి ఎదిగింది.. చేలో కలుపు మొక్కలు తీసే కూలీపని దగ్గర నుండి కనకపు గనిలో, ఖార్ఖాణాలో నేడు మహిళ పురుషునికి దీటుగా నిలిచింది. రేడియం కనుగొన్న మేడంక్యూరీ గాని, అంతరి క్షం లోకి దూసుకెళ్లిన కల్పనాచావ్లా గాని తాము స్త్రీలని, తమకు చేతకానివి పనులు ఉన్నాయని ఏనాడు అనుకోలేదు. మగవారితో సమానంగా అన్నిరంగాల్లో రాటుదేలి దీటుగా నిలిచారు. అయితే వ్యాపారవేత్తగా, పారిశ్రామిక వేత్తగా, రాజకీయవేత్తగా, సాహితీవేత్తగా ఎంత ఎదిగినా కొన్ని సందర్భాల్లో అత్తపోరును, భర్త పోరును తాము ఎదుర్కొక తప్పడం లేదని కొందరు మహిళలు వాపోతున్నారు. ఉద్యోగిగా తాను ఓ కార్యాలయానికి అధికారిణి అయినా, గృహిణిగా తాను వంటింటి కుందేలై అదనపు బాధ్యతలు భుజాన మోయాల్సి వచ్చు సందర్భాలు ఉన్నట్లు కూడా పేర్కొంటున్నారు. ఎంత సంపాదించినా మొత్తం తీసుకెళ్లి పెత్తనం...

• వివరాలు 2లో

మంజులాదేవి, అధ్యక్షురాలు, రాష్ట్ర ప్రభుత్వ నర్సస్ అసోసియేషన్..కర్నూలు..

రాజ్యాలను పాలించి యుద్ధాలు చేసిన వీర వనితల స్ఫూర్తితో మహిళలు ధైర్యంగా సమాజంలో నిలబడటానికి ప్రయత్నం చేయాలి.. ఇప్పుడు పురుషులతో పాటు స్త్రీలు వివిధ రంగాల్లో సమానంగా రాణిస్తున్నారు.. అదే స్ఫూర్తితో...

2లో

ఎలిజబెత్‌రాణి, వెన్నెల సొసైటి సంస్థ డైరెక్టర్, ఆదోని..

మహిళా సాధికారత సాధించాలి: నేటి సమాజంలో మహిళలు అభివృద్ధి చెందడానికి అన్ని రంగాల్లో అనేక అవకాశాలున్నాయి.. మహిళలు ధైర్యంగా సమాజంలో ముందుకు దూసుకెళ్లేదుకు ప్రయత్నించాలి. ముఖ్యంగా...

2లో

సమీరారెడ్డి, ప్రిన్సిపల్, ఏపిమోడల్ స్కూల్, కోసిగి..

మహిళలే దేశ ప్రగతికి సాధకులు... మహిళలే దేశ ప్రగతి సాధకులు.. ముందుగా నేను మహిళను అయినందుకు ఎంతో గర్విస్తున్నాను.. నేటి సమాజంలో స్త్రీల పాత్ర అభినందనీయంగా ఉంది.మహిళలందరూ...

2లో

వేసవిలో నీటి సమస్య తలెత్తకూడదు

: సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించిన కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, మార్చి 07, ప్రభాతవార్త : వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆదేశించారు... శుక్రవారం కర్నూలు నగర శివార్ల లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఉంది? సుంకేసుల నుండి నీటిని డ్రా చేసుకుంటున్నారా? సుంకేసులలో ఎన్ని టీఎంసీల నీటి లభ్యత ఉంది? నీటి ఎద్దడి లేకుండా తగినంత నీరు ఉందా ?అని కలెక్టర్ కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆరా తీశారు... జిల్లాలో నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 200 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, ప్రస్తుతానికి సుంకేసులలో 0.8 టిఎంసి ల నీటి లభ్యత ఉందని, సుంకేసుల నుండి నీటిని కూడా డ్రా చేసుకుంటున్నామని కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.. నీటి సమస్య ఏర్పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ శేషసాయి, డిఈ నరేష్, డిఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ అభివృద్ధికి పరిశ్రమలు అవసరం

- మంత్రి నారా లోకేష్‌తో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ చర్చ

ఆళ్లగడ్డ, మార్చి 7, ప్రభాతవార్తః అసెంబ్లీ అనంతరం ఐటి మంత్రి నారా లోకేష్‌తో ఆళ్లగడ్డకు సంబంధించిన అభివృద్ధి కోసం నిరుద్యోగులకు ఉపాధి కోసం ఆళ్లగడ్డకు పరిశ్రమలు కావాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిల మేరకు ఆళ్లగడ్డ ప్రజలకు ప్రతిఒక్కటి చేసి పెట్టాలని ముఖ్యంగా ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ యువకులు ఉండకూడదని ఆయనను కోరారు. స్పందించిన ఐటి మంత్రి నారా లోకేష్ కచ్చితంగా ఆళ్లగడ్డకు ఇండస్ట్రీలు ఇస్తామని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చేవిధంగా చూసుకుంటామని ఆయన హామి ఇచ్చారు. అంతరం ఆంధ్రప్రదేశ్ మహిళలందరు కలిసి మంత్రి నారా లోకేష్‌తో సమస్యల గురించి చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు.

శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

బనగానపల్లెరూరల్, మార్చి7, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవీరాట్‌కు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలను ఆలయ వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. అనం తరం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లాలో ఇద్దరు విద్యార్థులు డీబార్

కర్నూలు విద్య, మార్చి 7, ప్రభాతవార్తః కర్నూలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు పార్ట్-3లోని సబ్జెక్టు పరీక్షలు జరిగాయి. చూచిరాతకు పాల్పడిన ఇద్దరు విద్యార్థులను డీబార్ చేసినట్లు ఇంటర్‌బోర్డు ప్రాంతీయ అధికారి గురువయ్యశెట్టి తెలిపారు. 20,864 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగ, 414 మంది గైర్హాజరయ్యారు. బి క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒకేషనల్ కళాశాలలోనే డీబార్ అయినట్లు తెలిపారు.

జలాదివాసం వీడనున్న సంగమేశ్వరాలయం

కొత్తపల్లె, మార్చి 7, ప్రభాతవార్తః శ్రీశైలం జలాశాయాల్లో నీటి మట్టం 885 అడుగుల నుంచి 846.3 అడుగులకు చేరింది. దీంతో మండలంలోని సప్తనదుల సంగమేశ్వరం ప్రాంతంలో కృష్ణా జలాలు తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం నాటికి ప్రాచీన సంగమేశ్వరాలయం సాలాకార మండపం దిగువకు కృష్ణాజలాలు చేరాయి. మరో 8 అడుగుల మేర నీరు తగ్గితే ప్రాచీన సంగమేశ్వర ఆలయం జలాధివాసం వీడి భక్తులకు సంగమేశ్వరుని దర్శనభాగ్యం లభిస్తుంది.

ప్రధానమంత్రి జనఔషధ మందులు.. సద్వినియోగం చేసుకోండి

- జిల్లాకలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, మార్చి 7,ప్రభాతవార్త ప్రతినిధి తక్కువ ధరకే లభ్యమయ్యే నాణ్యమైన ప్రధానమంత్రి జనరిక్ ఔషధమందులను జనరిక్ దుకాణాల ద్వారా ప్రజలు పొంది సద్వినియోగం చేసుకోవాలని జిలా్ల కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. కేంద్రప్రభుత్వ జన దివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం నంద్యాల పట్టణం రైతునగర్‌లోని జనరిక్ మందుల దుకాణాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ ఈ దుకాణాల్లో బ్రాండెడ్ కంపెనీల మందులను తక్కువ ధరకే అందుబాటులో ఉంచారన్నారు. ప్రజలకు అవసరమయ్యే బ్రాండెడ్ కంపెనీల ద్వారా తయారుచేసిన మందులను జనరిక్ దుకాణాల్లో ప్రజల కోసం అందుబాటులో ఉంచారన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిపి, షుగర్ ఉన్న వారు ఇతర దుకాణాల్లో నాలుగు నుంచి ఐదువేల వరకు అయ్యే మందులు జనరిక్ మందుల దుకాణంలో తక్కువ ధరకే పొందవచ్చునన్నారు. కేంద్రప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నదన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైద్య, విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నాని ఆమె తెలిపారు.

గరుడవిమానంపై దర్శనమిచ్చిన.. ఉత్సవమూర్తులు..!

: హంసవాహనంపై దర్శనమిచ్చిన ప్రహ్లాదవరదుడు

నంద్యాల, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎగువ అహోబిలంలో గరుడవిమానంపై ఉత్సవమూర్తులు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉత్సమూర్తులు శ్రీదేవి, భూదేవి, జ్వాలానరసింహస్వాములకు ప్రత్యేక అలంకరణలు నిర్వహించి గరుడ విమానంపై కొలువుంచారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి క్షేత్రంలోను ఆలయంలో కొలువైన దేవుడిపై విమానం లాగ గోపురం ఉంటుందన్నారు. అహోబిల క్షేత్రంలో ఉండే గోపురాన్ని గరుడవిమానంగా పిలుస్తారన్నారు. స్వామి వారి ధ్యానశ్లోకంలో వర్ణించిన విధంగా యోగ నరసింహుడిగా ఈ వాహనంలో కనిపిస్తారని ఆయన పేర్కొన్నారు. గ్రామోత్సవంలో భాగంగా స్వర్ణ భూపాల వాహనం పై కొలువైన ఉత్సవమూర్తులను ఎగువ అహోబిల ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. దిగువ అహోబిలంలో హంసవాహనంపై ఉత్సవమూర్తి ప్రహ్లాదవరద స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలు నిర్వహించి హంసవాహనంలో కొలువుంచిన స్వామిని గ్రామోత్సవంలో భాగంగా దిగువ అహోబిల ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. గ్రామోత్సవంలో భాగంగా హంసవాహనంలో కొలువైన స్వామిని దిగువ అహోబిలంలోని మఠం వద్ద మర్యాదపూర్వకంగా కొద్దిసేపు ఆపగా అహోబిలమఠం 46వ పీఠాధిపతి శ్రీవణ్‌శఠగోపరంగనాథయతీంద్రమహాదేశికన్ పూజలు జరిపారు. దేవస్థానం తరపున అర్చకులు పీఠాధిపతిని సత్కరించి శఠారీ అందించారు. చూడముచ్చగా ఉన్న హంసవాహనంలో కొలువైన ఉత్సవమూర్తిని దర్శించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం ఎగువ, దిగువ అహోబిలాల్లో ఉత్సవమూర్తులకు అభిషేకం జరిపారు. ఎగువ అహోబిలంలో సుదర్శనమూర్తిని ఆలయపరిసరాల్లో ఊరేగించి గ్రామశుద్ధి జరిపారు. వేడుకల్లో భాగంగా ఎగువ అహోబిలంలో రాత్రి హనుమంత వాహనంపై ఉత్సవమూర్తి జ్వాలానరసింహస్వామి, దిగువ అహోబిలంలో సూర్యప్రభవాహనంపై ఉత్సవమూర్తి ప్రహ్లాదవరదస్వాములను కొలువుంచి ప్రత్యేక అలంకరణలు నిర్వహించి గ్రామోత్సవం జరిపారు. శ్రీరాముడి కోసం వెతుకుతూ నల్లమల్ల అటవీప్రాంతానికి చేరుకున్న ఆంజనేయస్వామికి నవనారసింహుల్లో ఒకరైన కారంజనరసింహస్వామి చేతిలో విల్లుతో ప్రత్యక్షమైనట్లు ఇతిహాసాలు పేర్కొంటునాన్నాయి. ఈ మేరకు నరసింహస్వామి విల్లు ధరించి హనుమంతవాహనంపై బ్రహ్మోత్సవాల్లో భక్తులకు దర్శనమిస్తారని అర్చకులు తెలిపారు. ఇదిలా ఉండగా కాకతీయరాజు ప్రతాపరుద్రమహారాజు మొదటిపీఠాధిపతికి కానుకగా ఇచ్చిన నృసింహస్వామి బంగారు విగ్రహంను పీఠాధిపతులు పరంపరగా ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకువెళ్లి పూజలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా దిగువ అహోబిలంలోని మఠంలో అహోబిలమఠం 46వ పీఠాధిపతి శ్రీవణ్‌శఠగోపరంగనాథయతీంద్ర మహాదేశికన్ బంగారు విగ్రహానికి పూజలు నిర్వహించిన దృశ్యాన్ని ప్రత్యక్షంగా తిలకించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మఠంజనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితాసలహాసంఘ సభ్యులు వైకుంఠం, మణియందర్, అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్, ఆళ్లగడ్డ విద్యుత్ డిఇఇ రవికాంత్‌చౌదరి, పాల్గొన్నారు.

అహోబిలంలో నేడు: అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఎగువ అహోబిలంలో శేషవాహనం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి చంద్రప్రభ, దిగువ అహోబిలంలో ఉదయ ఉత్సవం శ్రీయోగనృసింహగరుడ విమానం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి హనుమంతవాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం,అహోబిలమఠం ప్రతినిధులు తెలిపారు.

సూపర్‌సిక్స్ హామీల అమలెక్కడ

- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, మార్చి7, ప్రభాతవార్త: తెలుగుదేశం ప్రభుత్వ పెద్దలకు, నాయకులకు మా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు ధైర్యముంటే సమాధానం ఇవ్వాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టి బడ్జెట్ బండారాన్ని బయటపెట్టిన మా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంధించిన ప్రశ్నలకు ఇచ్చే సమాధానం మీకులేక మా అధినేత పైనే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాలను ఏమయ్యాయని ప్రశ్నించారు. రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టిన కూడా సూపర్‌సిక్స్ పథకాల ఊసేలేదన్నారు. మా మ్యానిఫెస్టోలో పెట్టిన 143 హామీల మాటేమిటి, ఆడబిడ్డ నిధి నెలకు రూ.1500లు ఏమైంది, నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేల మాటేంటని, తల్లికి వందనం ప్రతి విదార్థికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పారని దీనికి ఏడాదికి రూ.13050 కోట్లు అవుతుందని కాని బడ్జెట్‌లో కేటాయించింది మాత్రం రూ.8278కోట్లు అని, రైతన్నలకు అన్నదాత సుఖీభవ ద్వారా ఏడాదికి రూ.20వేలు ఇస్తామన్న హామీ ఏమైంది, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు 50 సంవత్సరాలకే పింఛన్ అన్న హామీ ఏమైందని, మహిళలకు ఉచిత బస్సు ఊసేలేదని మరోసారి మహిళలను మోసం చేశారని ఆరోపించారు. దీపం పథకానికి రూ.3900 కోట్లు అయితే బడ్జెట్‌లో కేటాయించింది మాత్రం రూ.2601కోట్లని మొదటి సంవత్సరం రూ.865కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో 66లక్షల పెన్షన్లు ఇస్తే ఈ ప్రభుత్వంలో 62లక్షల పెన్షన్లు మాత్రమేనన్నారు. 2014-2019వ వరకు రాష్ట్రం చెల్లించాల్సిన బకాయిలు రూ.42వేల కోట్లని, టీడీపీ చెల్లించాల్సిన రూ.21వేల కోట్ల విద్యుత్ బకాయిలను వైసీపీ ప్రభుత్వం చెల్లించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పు రూ.14లక్షల కోట్లని ఊదరగొట్టిన నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పక్షపాతానికి, రాగద్వేషాలకు అతీతంగా పాలన సాగిస్తానని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసీపీ సానుభూతిపరులకు ఎలాంటి పనులు చేయవద్దంటూ హుకుం జారీ చేయడం చంద్రబాబునాయుడు నైజమేంటో ప్రజలు గుర్తించాలన్నారు. మంత్రి నారా లోకేశ్, మంత్రి నాదెండ్ల మనోహర్ ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థంకావడం లేదన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యమని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామోహన్‌రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వైసీపీ నాయకులు జిల్లెల్ల శివశంకర్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, వై.మనోహర్‌రెడ్డి, గౌండా మహబూబ్ బాషా, తమ్మడపల్లె రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వవ్యాప్తం 'ఆమె'..!

(మొదటి పేజీ తరువాయి) : చెలాయించే భర్త దోసిట్లో పోసే సన్నివేశాలు ఈ వ్యవస్థ నుండి కనుమరుగై పోయిన నాడే నిజమైన మహిళా దినోత్సవమని కొందరు మహిళలు అభిప్రాయపడుతున్నారు. అలాగే నిర్భయ చట్టం తెచ్చినా, దిశ చట్టాన్ని పగడ్బందిగా చేసినా నేడు మహిళలకు ఎక్కడ కూడా మేలు చేకూర్చడం లేదనిపిస్తోంది..

మహిళా దినోత్సవం రోజు ఎలా వచ్చింది:

మహిళలు హక్కుల కోసం వందేళ్ల క్రితం జరిపిన పోరాటం సాక్షిగా మహిళా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8న జరుపుకోవడం మొదలైనట్లు తెలుస్తోంది..1911లో మహిళలు రగిల్చిన స్ఫూర్తి ఎందరో మహిళల్లో ధైర్యాన్ని నింపింది. నేటి స్త్రీ చదువుల్లోనూ, ఉద్యోగాల్లోనూ ముందుండి..ఏ రంగంలోనైనా నేను సైతం అంటున్న స్త్రీ సమాజం ఇప్పటికి వ్యక్తిత్వం కలదిగా, ఇష్టా ఇష్టాలు అభిప్రాయాలు గల వ్యక్తిగా గుర్తించడం లేదు..అనంతరం పరిణామాల్లో భాగంగా 1975లో యూఎన్ఓ స్త్రీల సమస్యలను చర్చించడానికి ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఏ దేశానికి ఏ జాతికి చెందిన స్త్రీ అయినా సమానంగానే అణచివేతకు గురవుతున్న స్త్రీల సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరగాలని ఆ సమావేశం పేర్కొన్నది. అప్పటినుంచి 1975లోనే మార్చి 8వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించినట్లు ప్రపంచ సంస్థలు తెలుపుతున్నాయి..

ఆరోగ్యము అంతంతే: పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునేదాకా ఎన్నో పనులు, మరెన్నో బాధ్యతలు..! క్షణం తీరకలేని ఈ నిత్య సమరం ముందు 'ఆమె' తన ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతుందని సర్వేలు చెపుతున్నాయి.. మహిళలు పనుల్లో పడిపోతున్నారని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తేలింది. అనారోగ్యానికి గురైనప్పుడే మాత్రమే రెగ్యులర్ చెకాప్‌లకు వెళ్తున్నట్లు 63శాతం మహిళలు అంటున్నారు. 16శాతం మంది మాత్రమే రెగ్యులర్ చెకాప్‌లకు వెళ్తున్నట్లు తెలిసింది. 71శాతం మహళలు ఏడాదిలో ఒకటి, రెండు సార్లు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఇన్ని సమస్యలు చుట్టుముడుతున్నా కేవలం 39శాతం మంది మహిళలకు మా త్రమే ఆరోగ్య బీమా ఉంది. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడంతో మగవారితో పోల్చికుంటే కీళ్ల నొప్పులు, రక్త హీనత, హార్మోన్లు అసతూల్యత క్యాన్సర్ల బారిన పడే అవకాశాలు మహిళల్లో ఎక్కువని ఆరోగ్యనిపుణులు చెపుతున్నారని ఓ నివేదిక తేల్చి చెపుతోంది.. పురుషులతో పాటు స్త్రీలకి సమాన హక్కులు కల్పించాలని మహిళా బిల్లు మూడు దశాబ్దాలుగా పార్లమెంట్‌లో ఆమోదం పొందలేక పురిటి నొప్పులు పడుతోంది.. అన్ని రాజకీయ పార్టీలు మహిళా సాధికారత గురించి మాట్లాడతాయే గానీ బిల్లు ఆమోదింపబడలేదు.. అయినా మహిళలు బిల్లులతో మాకేంటి పని అంటూ మా సత్తా మాకేంటో తెలుసు అంటూ అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారు..

(మొదటి పేజీ తరువాయి) : రాజకీయాల్లోకి వచ్చి చట్ట సభలకు వెళ్లి శాసనాలు చేయడంలో కీలక భూమిక పోషిస్తున్నారు..స్త్రీ, పురుషుల మధ్య అంతరం ఎంతగా తగ్గితే అంత వేగంగా వృద్ధి రేటు పెరుగుతుంది..ప్రతి రంగంలో మహిళకు సమానత్వం కోసం సమరం చేయాల్సి వస్తోంది..నేను మహిళనైనందుకు గర్విస్తున్నాను.. ఎందుకంటే స్త్రీ మగవాడికి ఏ రంగంలోను తీసిపోకుండా అన్ని బాధ్యతలు చేపడుతూనే మళ్లి కుటుంబ బాధ్యతలు మోస్తుంది. అలాగే భార్యగా, తల్లిగా, కోడలుగా పాత్రలు పోషించే సమర్థత స్త్రీలో మాత్రమే దాగి ఉంది...

(మొదటి పేజీ తరువాయి) : మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి.. మహిళలు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తున్నారు..మహిళ యువత ఆకర్షణకు గురి కాకుండా ఒక లక్ష్యంతో చదివి బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలి..భారతదేశంలో ఓ మహిళ రాష్ట్రపతిగా, కొనసాగుతుండడం మహిళల అభ్యున్నతికి నిదర్శనం..ముఖ్యంగా చట్టసభలలో 50శాతం రిజర్వేషన్‌లు కల్పించి వారికి పూర్తి భద్రత అందించాలి. కుటుంబాల్లో వేధింపులు, కాలేజిల్లో, కార్యాలయాల్లో వేధింపులకు గురవుతున్నారు. ఈ సమస్యలను సంఘటితంగా ఎదుర్కొవాలి. పోరాటాల ద్వారే హక్కులను సాధించుకునేందకు అవకాశం ఏర్పడుతుంది..

(మొదటి పేజీ తరువాయి) : తమ స్వశక్తితో, ఆత్మ గౌరవంతో ఉన్నత స్థితికి చేరుకోవాలి.. మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.. అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షిస్తున్నారు..ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్న ఆర్యోక్తి నేడు కనిపించడం లేదు..నేటికి ఆడవారిపై అత్యాచారం వంటి అమానుష సంఘటనలు జరుగుతుండటం దురదృష్టకరం.. స్త్రీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎంత ఎదుగుతున్నా ఇంకా కొన్ని చోట్ల మహిళల పట్ల వివక్ష కొనసాగడం శోచనీయం. అయితే గతం కన్నా ఇప్పుడు మహిళలు ధైర్యంగా ముందుకు వస్తున్నారు. ఆత్మస్థైర్యంతో తమ ఆశయాలను సాధించుకుంటున్నారు. చట్టాలపై, గృహహింస లాంటి సంఘటనలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి. సొంత నిర్ణయాలు తీసుకుని సమాజంలో గుర్తింపు పొందేందుకు ప్రయత్నాలు చేయాలి. అన్యాయంపై ఎదుర్కొనే ధైర్యంతో పాటు ఎవరిని ఎక్కడ సంప్రదించాలో తెలుసుకోవాలి.

టైలరింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

చాగలమర్రి, మార్చి 7, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధిపరచడానికి ఆంధ్రప్రదేశ్ వెనుబడిన తరగతుల ఆర్థికసంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ శుక్రవారం తెలిపారు. కమ్మ, రెడ్డి, కాపు(బలిజ) క్షత్రియ, ఈబిసి, ఆర్యవైశ్య బ్రాహ్మణ వర్గాలకు చెందిన 18నుంచి 50 సంవత్సరాల లోపు వయసుగల మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తామన్నారు. ఆసక్తిగల మహిళలు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులధృవీకరణపత్రం, మొబైల్‌నెంబర్లతో వారి సచివాలయాల్లో దరఖాస్తుచేసుకోవాలని ఎంపిడిఓ సూచించారు.

మహిళలే ఈసృష్టికి మూలం

– అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఏవో పవన్ కుమార్

వెలుగోడు, మార్చి 7, ప్రభాతవార్తః వెలుగోడు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధైర్యం, సంకల్పం, దయ మహిళలకు ఉన్న ఈ గుణాలే ప్రపంచాన్ని ప్రకాశవంతం చేస్తున్నాయని మహిళలు సాధించిన విజయాలు అభినందించేందుకు లింగమానవత్వంపై అవగాహన కల్పించేందుకు మహిళా దినోత్సవం జరుపుకోవాలన్నారు. ప్రతి బాలికకు హక్కులు, సమానత్వం, సాధికారత దిశగా అడుగులు వేయాలని వారు తెలిపారు. మహిళలే ఈదృష్టికి మూలకారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహాగొప్పదన్నారు. మహిళలను గౌరవించే బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు. అనంతరం మహిళా వ్యవసాయ సిబ్బందిని ఏవో మెమోంటోలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు సుధారాణి, అంజిత్ కుమార్‌రెడ్డి, అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

మిల్టన్ స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

– మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి – ఆయుర్వేదిక్ డాక్టర్ కీర్తిప్రియా

ఆదోనిలీగల్, మార్చి07, ప్రభాతవార్త; నేడు మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిల్టన్ స్కూల్ ఓల్డ్ స్టూడెంట్, ఆయుర్వేదిక్ డాక్టర్ కీర్తిప్రియా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఒక ఇల్లు బాగుపడాలంటే మహిళ ఇంటికి ఎంత ముఖ్యమో అదేవిధంగా దేశానికి కూడా మహిళ అంతే ముఖ్యమని చెప్పారు. మహిళా సాధికారిక గురించి చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ హెచ్.రమేష్‌బాబు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, దేశంలోనే కాదు ప్రపంచంలో మహిళా స్థానం గొప్పగా నేడు ఉందన్నారు. మహిళలు ఎక్కడ పూజింపబడతారో, గౌరవంచబడతారో అక్కడ ఆ దేశం, ఆ ఇల్లు సుస్థిరంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ బి.నాగరాజు మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభ పరిణామమన్నారు. ప్రతిఒక్కరూ బాలికలను బాగా చదివించి ప్రయోజకుల్ని చేయాలని పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాఉలందరికీ ఆట విడుపు కోసం మ్యూజికల్ చైర్స్ గేమ్‌ను ఏక్ మినిటట్‌గేమ్‌లను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన మహిళా ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మేడం సుశీల, లావణ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల డిమాండ్ల సాధనకై మార్చి 12 మహాధర్నా

కొత్తపల్లె, మార్చి 7, ప్రభాతవార్తః 100 రోజులు ఉపాధి పనులు పూర్తిచేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పనిదినాలు కల్పించి సమ్మర్ అలవెన్స్, ప్లేస్లిపులు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం స్వాములు, మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు. వారు శుక్రవారం మండల పరిధిలోని పాతమాడుగుల గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీల దగ్గరి నుండి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2 కోట్ల మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారనా న్నారు. వీరికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక నిత్యం పొట్టకూటి కోసం ఏ పని దొరికితే ఆ పనికి భవన నిర్మాణ ఉపాధి పనులకు వెళ్తున్నారన్నారు. ఆ పనుల్లో పోటీపెరిగి చేతినిండ పనిలేక సుదూర ప్రాంతాలకు వలసపోతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలసలు నివారించి ఉపాధి హామి పని 200 రోజులకు పెంపుచేయాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.25లక్షల నగదు, రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి మార్చి 12న విజయవాడలో జరిగే మహాధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

దేవనకొండ, మార్చి07, ప్రభాతవార్త; మండలంలో బీసీ, ఈబీసీ (కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు, బలిజ) మహిళలకు బేసిక్ టైలరింగ్ శిక్షణ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీడీఓ సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల్లోపు మధ్య వయస్సు గల మహిళలు అర్హులన్నారు. శిక్షణ వ్యవధి 45 రోజులు, 60 రోజులు, 90 రోజులు ఉంటుందన్నానరశిక్షణ కేంద్రంలో ముఖ గుర్తింపు వ్యవస్థ ద్వారా మాత్రమే హాజరు ఉంటుందన్నారు. ప్రాథమిక టైలరింగ్‌పై శిక్షణ మరియు శిక్షణ పూర్తి అయిన తర్వాత అభ్యర్థికి ఒక టైలర్ మోడల్ కుట్టు యంత్రం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాచ్ శిక్షణ పూర్తి అయిన వెంటనే శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఒక పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని లేదా నెట్ సెంటర్‌ల ద్వారా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

మెను ప్రకారం భోజనం వడ్డించాలి

కొత్తపల్లె, మార్చి 7, ప్రభాతవార్తః విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నభోజన పథకం మెను ప్రకారం వడ్డించాలని సర్వశిక్షా అభియాన్ నంద్యాల జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ప్రేమంత్‌కుమార్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి లతితా కుమారిలు సూచించారు. వారు శుక్రవారం స్థానిక కస్తూరిభా గాంధీ బాలిక పాఠశాలను అకస్మిక తనిఖీచేశారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయుల అటెండెన్స్, విద్యార్థుల అటెండెన్స్ తరగతి గదులు వంటశాలలు, నూతన గదుల నిర్మాణం మధ్యాహ్నభోజన పథకాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించే మెను ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. నిర్వాహకులు వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలు వాడాలన్నారు. అనంతరం నిర్వాహకులకు సలహాలు, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఇనాయతుల్లా, బాలాజీ నాయక్, ప్రిన్సిపాల్ కృష్ణాబాయి, ఉపాధ్యాయురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవోపా, వామక్ష ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఆదోనిలీగల్, మార్చి07, ప్రభాతవార్త; ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) మరియు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ గట్టు మల్లయ్యశెట్టి ప్రభుత్వ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బాలికలకు మహిళా శక్తి అనే అంశంపై వ్యాసరచన పోటీలు, చదరంగం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశామని అవోపా మరియు వామ్ అధ్యక్షులు, భారతసేవా రత్న అవార్డు గ్రహీత డా.వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఇందులో గెలుపొందిన బాలికలు వీణ, శ్రావణి, అపూర్వలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండడం హర్షనీయమని చెప్పారు.

– రోగులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో గత నెలలో అవోపా, వామ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్‌లు చేయించుకున్న రోగులకు దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత, ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. భగవంతుడి ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. అవోపా, వామ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవోపా, వామ్ సభ్యులు రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్న, నగేష్, ప్రసాద్‌రావు, ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు ఇంద్రావతి, జయప్రద, మంజుల, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ఉద్యమ యువ నాయకుడు ఇంటిపై రాళ్ళదాడి

కర్నూలు విద్య, మార్చి 7, ప్రభాతవార్తః నగరంలోని రాయలసీమ ఉద్యమ యువ నాయకులు, రాయలసీమ విద్యార్థి సమైక్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్ ఇంటిపై గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాళ్ళదాడి చేశారు. ఈఘటనపై త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మన్మద విజయ్‌కు ఫిర్యాదుచేసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా రాయలసీమ యువ నాయకుడు సీమకృష్ణ రాథోడ్ మాట్లాడుతూ వరుసగా ఇది మూడోసారి రాళ్ళదాడి జరిగిందని గతంలో కూడ రెండు ద్విచక్రవాహనాలు ధ్వంసం చేసినట్లు తెలిపారు. కక్షపూరితంగా రాళ్ళదాడిచేసిన వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుచేసిన వారిలో రాయలసీమ ఉద్యమ యువనాయకులు ఆర్పిఐఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్, ఆర్‌వై పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వివి నాయుడు, రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న, బంజారా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం నాయక్ చంద్రనాయక్ తదితరులు ఉన్నారు.

శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో పిఎం పాఠశాలలపై సమీక్ష

: జిల్లా అడిషినల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.హెమంత్‌కుమార్

ఆత్మకూరు,మార్చి07,ప్రభాతవార్త; ప్రధానమంత్రి యోజన పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, కాంట్రాక్టరులు, ఇంజనీరులు కలసి పాఠశాలల అభివృద్ధికి సహకరించే విదంగా ముందుకు వెళ్లాలని నంద్యాల జిల్లా అడిషినల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.హేమంత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు నియోజకవర్గాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి యోజన పథకం క్రింద అక్షరాస్యులను నిరక్ష్యారాసులుగా తీర్చిదిద్దే విదంగా ఆత్మకూరు మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక స్కూలు, మున్సిపాలిటిలో బాలుర హైస్కూలులో మరో పాఠశాల మంజూరైయ్యాని గుర్తుచేశారు. శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం 13 పాఠశాలలు ప్రధానమంత్రి యోజన పథకం క్రింద మంజూరైనవి తెలిపారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని మొత్తం 20 పాఠశాలలు ప్రధానమంత్రి యోజన పథకం క్రింద నూతనంగా పాఠశాలలు మంజూరు కావడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ పాఠశాలల అభివృద్ధి పనులు కొనసాగించే విదంగా ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, కంట్రాక్టరులు, ఇంజనీరులు అభివృద్ధి పనులు చేపట్టే విదంగా ముందుకు వెళ్లాలని సమీక్ష సమావేశంలో జిల్లా అడిషినల్ కోఆర్డినేటర్ సూచించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి లలితకుమారి, సెక్రారియాల్ అధికారి రఘురామిరెడ్డి, రామోహాన్, ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి బాలాజినాయక, సురేష్‌కుమార్, నందికొట్కూరు నియోజకవర్గం ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల్లో చైతన్యం కోసమే సినిమా ప్రదర్శన-సిఐ

కోవెలకుంట్ల, మార్చి 7,ప్రభాతవార్త : సమాజములో మహిళలు నిత్యము ఎదుర్కొంటున తీరు బాలికలకు కళ్లకు కట్టినట్లు చూపించి వారిలో చైతన్యము తెప్పించేందుకు సినిమా ప్రదర్శణ చూపించామని సిఐ హనుమంతునాయక్ చెప్పారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోవెలకుంట్ల సర్కిల్ పరిదిలోని రేవనూరు, సంజామల, కోవెలకుంట్ల పరిదిలోని బాలికల పాఠశాలలో ఉంటున్న 300మంది బాలికలకు స్థానిక వెంకటేశ్వరు నినిమా హాల్లో ఉచితంగా సినిమా ప్రదర్శంచామని చెప్పారు.సమాజమలో జరుగుతున్న తీరు తెన్నలను వారికి చూపించి వారిలోచైతన్యము తెప్పించడాని సినిమా చూపించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో యస్ఐలు మల్లికార్జునరెడ్డి భూపాలుడు, రామయ్య లు పాల్గొన్నారు.

24 మందికి జాబ్ మోళాలో ఉద్యోగ అవకాశాలు

కోడుమూరు,మార్చి 7, ప్రభాతవార్త ః స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలల్లో శుక్రవారం ఏ.పి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలల్లో 24 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కాయి. ఈ మేళా కార్యక్రమాన్ని కళశాల డైరెక్టర్,ప్రిన్సిపాల్ గోట్ల శేఖర్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమంతో నిరుద్యోగులకు చక్కటి సదవకాశం ఏర్పాటు చేయడం హర్షించతగ్గ విషయమన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా డిజిటల్ కంప్యూటర్ ల్యాబతో తమ కళాశాలల్లో స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు వివిధ రకాల శిక్షణిచ్చి వారికి ఉచితంగా సర్టిఫికేట్లను అందజేస్తున్నామన్నారు. అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నుంచి 36 మంది నిరుద్యోగ యువతి యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ కో ఆర్డినేటర్ వై.వీరేష్,ప్లేస్‌మెంట్ అధికారి సాయితేజ,స్కిల్ సిబ్బంది హరిబాబులు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళా అభివృద్ధి

కర్నూలు విద్య, మార్చి 7, ప్రభాతవార్తః ప్రతి మహిళా చదువుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ న్యాయవాది సి సరళాదేవి పేర్కొన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన సి సరళాదేవి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మహిళ చదువుకుంటే ఆ కుటుంబంలో ప్రతిఒక్కరికి చదువు చెబుతుందన్నారు. లింగసమానత్వం గురించి అవగాహన పెంచడం మహిళల గొంతులు వినిపించడం వారి హక్కులను రక్షించడం వంటివి చాల కీలకమన్నారు. విద్యార్థులు మారుతున్న సమజాంలో ఆహారం విషయంలో కూడ జాగ్రత్తలు తీసుకొని మంచి ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూరాణాల్లో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని అనాటి ప్రాధాన్యత నేడు లేకపోవడం బాధకరమన్నారు. ఈసందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డా.అనుషా, డా.స్వప్న శ్రీ, డా.ఫామిదా, డా.పార్వతీ, డా.షానావాజ్, డా.వినోలియా, డా.విమల, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దఅనంతాపురంలో శ్రీరామసీతాఫలం

: ఆరోగ్యానికి మంచిచేసే పండ్లపై మక్కువ

: షుగర్, గుండెపోటు, క్యాన్సర్ వ్యాదులకు మంచి ఫలం

ఆత్మకూరు,మార్చి07,ప్రభాతవార్త; రామ ఫలం అనే సీతాఫలం పండ్ల పేర్లు వినే ఉంటాం అయితే ఈ పండ్లు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తమ ఇంటి ఆవారణాలలో పెంచుకోవడం విశేషం. ఆత్మకూరు మండల పరిధిలోని పెద్దఅనంతాపురం గ్రామంలో శ్రీరామ సీతాఫలం పండ్లను చూసి ప్రజలు అధిక సంఖ్యలో తినేందుకు పోటిపడ్డారు. ఈ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మంచి చేసే పండ్లుగా బావిస్తారు. షుగర్, గుండెపోటు, క్యాన్సర్ రక్తం శుద్ది చేయడం వంటి వ్యాదులకు ఈ పండ్లను కేవలం ధనవంతులు మాత్రమే తినేవారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో ఈ పండ్లు రావడంపై పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

9న కప్పట్రాళ్ల గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

– ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణ విజ్ఞప్తి మేరకు వైద్య శిబిరం ఏర్పాటుకు చర్యలు

దేవనకొండ, మార్చి07, ప్రభాతవార్త; మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల వద్ద ఈనెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు కర్నూలు సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. కప్పట్రాళ్ల గ్రామ దత్తపుత్రుడు, ఐపీఎస్ అధికారి అయిన ఆకె రవికృష్ణ (ప్రస్తుత ఈగల్ ఐజీ) విజ్ఞప్తి మేరకు గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో ఆర్థో డాక్టర్ జి.వి.ఎస్.రవిబాబు, ఎంబీబీఎస్ డాక్టర్లు శృతి, ఎస్.వి.చంద్రశేఖర్, మల్లేశ్వరి, ఆయుర్వేదిక్ డాక్టర్ నాగరాజులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తారన్నారు. బీపీ, షుగర్, కీళ

ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

: మహిళా అభ్యున్నతికి రావూస్ కళాశాల కృషి చేస్తుంది.

ఎమ్మిగనూరు. 07మార్చి ప్రభాతవార్త: భారతీయ సంస్కృతి ,మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని రావుస్ డిగ్రీ కళాశాల సీఓఓ బి. సుజనారెడ్డి హితువు పలికారు. శుక్రవారం పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో సిఓఓ బూదురు సుజనారెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో చదువుతున్న మహిళా విద్యార్థులకు ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ పడిగే హేమ పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ సివిల్ జడ్జి పి.హేమ మరియు కళాశాల సీఓఓ శ్రీమతి బి.సుజనారెడ్డి మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టి లేదని,భారతీయ సనాతన సాంప్రదాయంలో స్త్రీని ఆదిపరాశక్తిగాభావిస్తారు.కంటిపాపలా కాపాడే స్త్రీ మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీ అంటే "అబల కాదు సబలని " కావున ప్రతి మహిళా ఒక శక్తిగా మారాలని సూచించారు. కూతురిగా, సోదరిగా, భార్యగా, కోడలిగా, తల్లిగా, అమ్మగా, అమ్మమ్మగా అన్ని పాత్రలను పోషించడం స్త్రీకే సాధ్యమన్నారు. అలాగే విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణించాలని కోరారు. దీనిలో భాగంగా మహిళలు విలువలు, క్రమశిక్షణ, ధైర్యాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అలాగే నేటి సమాజంలో మహిళలు రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాల్లో ప్రగతిపథంలో పయనిస్తున్నప్పటికీ మన దేశంలో మహిళలపై లింగ వివక్షత, లైంగిక దాడులు, గృహహింస, లాంటి దురాచారాలు అక్కడక్కడ జరుగుతున్నాయని వాటిని రూపుమాపడానికి మహిళలందరూ ఐకమత్యంతో నడుంబిగించి పోరాటం చేసేటట్లు దృష్టి సారించాలని కోరారు. భారత రాజ్యాంగ మహిళలకు అనేక చట్టాలు కల్పించిందని నేటికాలంలో మహిళా చట్టాలు రాజ్యాంగం కఠినతరం చేసింది. భారతీయ సనాతన సాంప్రదాయ కుటుంబంలో ఆడపిల్లలను పెంచే విధానంలో తల్లిదండ్రులు లింగ వివక్షత చూపకుండా స్వేచ్ఛ సమానత్వం కల్పించడమే కాకుండా భారతీయ సాంప్రదాయాలకు అతీతంగా పెంచాలి. మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యము. కాబట్టి రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కుద్వారా ప్రతి మహిళను చదివించి ఖిఇల్లాలి చదువు ఇంటికి వెలుగుఖి అనే నినాదంతో వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథిలకు కళాశాల సీఓఓ సుజనా రెడ్డి మరియు మహిళా అధ్యాపక బృందం కలిసి శాలువతో సన్మానించారు. ఆతర్వాత కళాశాల మహిళా విద్యార్థులు మాట్లాడుతూ తాము కూడా ఉన్నతంగా చదువుకొని తమ తల్లిదండ్రుల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మహిళా సాధికారతకు తోడ్పడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాలైన నాటికలు, సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శించి మహిళాశక్తి సాధికారత ఆనందోత్సవంలో మునిగితేలారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో మొదటి విజేతగా సెకండ్ ఇయర్ స్టాటిస్టిక్స్ ఆనర్స్ విద్యార్థిని ఎస్. సుప్రియ, రెండవ విజేతగా సెకండ్ ఇయర్ హిస్టరీ ఆనర్స్ విద్యార్థిని కే. తేజస్విని,మూడవ విజేతగా సెకండ్ఇయర్ బీకాం ఆనర్స్ విద్యార్థిని బి.నిహర్షిత విజేతలుగా నిలిచారు. వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నెగ్గిన మహిళా విద్యార్థులకు కళాశాల సీఓఓ బి.సుజనా రెడ్డి బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మినూరు పట్టణబార్ ప్రెసిడెంట్ గురు రాజారావు, పట్టణ ఏఎస్ఐ నాయక్ మహిళాఅడ్వకేట్స్ విమల, జభిత, కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రామ్ ఇంఛార్జ్ విజయకుమార్, స్కిప్ రైటర్ పాల రాజ్, మహిళా అధ్యాపకులు నందిని, అన్నపూర్ణ, రాజేశ్వరి, శృతి ప్రియా, సంధ్య మరియు అధ్యాపకులు మహిళాసిబ్బంది విద్యారెడ్డి, ప్రభావతి లతో పాటు కళాశాల మహిళా విద్యార్థులు పాల్గొన్నారు..

నాటుసారాను పూర్తిగా రూపుమాపాలి

కర్నూలు హాస్పిటల్, మార్చి 7, ప్రభాతవార్త: నాటుసారాను మానివేయాలని వాటి వల్ల వచ్చు అనర్థాలను గురించి వాటి వల్ల జరుగు నష్టాల గురించి వివరించి నాటు పూర్తిగా రూపుమాపాలని డిప్యూటి కమిషనర్ పి శ్రీదేవి, అసిస్టెంట్‌కమిషనర్ అఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆర్ హనుమంతరావులు తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, సిఐలు చంద్రహాస్, రాజేంద్ర ప్రసాద్, జయరాం నాయుడు ఇతర సిబ్బందితో పాటు మెప్మా పిడి, సిడిపిఓ ఐసిడిఎస్ సూపర్‌వైజర్, అధికారులు పాల్గొని వారి యొక్క సూచనలు, సలహాలు చెప్పి నాటుసారా పూర్తిగా మానివేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్, విఆర్వో, పోలీస్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విధ్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి

– మంత్రాలయం ఎంఈఓ మొయినుద్దీన్

మంత్రాలయం,మార్చి 7,ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలోని ఆయా గ్రామాల పదవ తరగతి విధ్యార్థులు ఒత్తిడితో కాకుండా ప్రశాంతంగాపరీక్షలు వ్రాయాలని మంత్రాలయం ఎంఈఓ రాఘన్న అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చిలకలడోణ కెజిబివి,హైస్కూల్‌లను తనిఖీ చేశారు.ముందుగా పదవ తరగతి విధ్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు పరీక్షలు వ్రాసే సమయంలో ఒత్తిడికి లోనుకావద్దన్నారు.ప్రశాంతంగా పరీక్షలు వ్రాస్తే తప్పకుండా ఉత్తీర్ణులు అవుతారన్నారు.బట్టీకాకుండా అర్థమయ్యే విధంగా చదివితే ప్రశ్నలకు జవాబులు సులభంగా రాయవచ్చన్నారు.అనంతరం విధ్యార్థులకు ఉచితంగా పెన్నులను పంపిణీ చేశారు.కెజిబివి ప్రిన్సిపల్ శాంతి,హెచ్ఎం జాన్సన్ ఉపాధ్యాయులు నాగరాజు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు ఘనంగా సన్మానం

తుగ్గలి,మార్చి 7,ప్రభాతవార్త: మండల కేంద్రమైన తుగ్గలిలోనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య అధికారులు డా.ప్రవీణ్‌కుమార్, డాక్టర్.ప్రతిమ ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళుతుండడంతో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు, మిత్రులు వారిని దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కారించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ జిల్లా వైద్యాధికారి డా.బాస్కర్,డిప్యూటి డి.ఎం.హెచ్.వో.రఘురామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు జిల్లా అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలంలో డా.ప్రవీణ్‌కుమార్ ఆరు సంవత్సరాలు, డా.ప్రతిమ రెండు సంవత్సరాలు విధులు నిర్వహించి వైద్య ఆరోగ్యశాఖకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు. ప్రజలకు వైద్యసేవలు అంధించి ప్రజల మన్ననలు పొందారని వారు తెలిపారు. డాక్టర్లు మాట్లాడుతు తుగ్గలి మండలం తమకు సొంత మండలంలా ఉన్నదని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సొంత ఇల్లులాగా ఉందని, ఈ ప్రాంత ప్రజలు సిబ్బంది తమకు అంధించిన సహకారం ఎప్పటి మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య అధికారి డా.అమర్‌నాథ్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీర్ వెంకటేశ్వర్లు, క్షయవ్యాధి సూపర్‌వైజర్ ఈరన్న, పి.హెచ్.ఎన్. సరస్వతి,వెంకటరామయ్య, నాగమ్మ, స్టాఫ్ నర్సులు మహేశ్వరి,రామలక్ష్మి, రాజేశ్వరి,ఫార్మాసిస్ట్ రమేష్, ల్యాబ్ టెక్నిషియన్ మోలాలి,ఎ.ఎన్.ఎం. టి.హెచ్.వోలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాయు నీటి కాలుష్యాన్ని నియంత్రించాకే పనులు చేపట్టాలి

– విలువైన భూములను రైతుల నుండి తక్కువ ధరకే కొనుగోలు

– కాలుష్యంతో అల్లాడి పోతున్నామంటున్న ప్రజలు

తుగ్గలి,మార్చి 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని పగిడిరాయి, జొన్నగిరి,ఎర్రగుడి, పి.కొత్తూరు, ఉప్పర్లపల్లె, బొల్లవానిపల్లె, మద నాంతపురం గ్రామాల ప్రాంతాలలో బంగారు నిక్షేపాలు ఉన్నాయంటూ జియో మైసూర్ సర్వీస్ ఇండియా కంపెనీవారు త్రవ్వకాలు జరుపతు న్నారని అయితే కంపెనీవారు డిల్లింగ్ చేయడం వల్ల తమ గ్రామాలకు వచ్చే త్రాగునీరు కలుషితం అవుతున్నాయని కంపెనీకి చెందిన భారీ వాహనాలు మైనింగ్ వెళ్ళేదారిలో వెళ్ళడం వలన వాయుకాలుష్యం ఏర్పడి తమ పంట పొలాలు నాశనం అవుతున్నాయని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రోళ్ళపాడు వెంకటేష్,టీచర్ పగిడిరాయి రామాంజనేయులుతో పాటు ఆయా గ్రామాల రైతులు వాపోయారు. దీంతో వారు ఇటీవల తమ సమస్యను ఏపి పోల్యూషన్ కంట్రోలు బోర్డు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ ఫిర్యాదులలో భాగంగా శుక్రవారం ఏపి పోల్యూషన్ కంట్రోలు బోర్డు కర్నూలు పోల్యూషన్ ఏఈ కె.చరణ్, పోల్యూషన్ ఫీల్డు అసిస్టెంట్ రాజు జొన్నగిరి వద్ద జియో మైసూర్ సర్వీస్ ఇండియా కంపెనీ పరిసరాలను పరిశీలించారు. కనీసం తమ గ్రామాలలో ట్యాంకర్ల ద్వార త్రాగు నీటి సరఫరా చేయకుండా తాగునీటి బోర్లు కూడా డ్రిల్లింగ్ చేయకుండా, బోర్లు కూడా వేసినట్లు, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు కంపెనీవారు చెబుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. 2017లో కంపెనీ వారు ప్రజాభిప్రాయ సేకరణ జరిగినపుడు జియో మైసూర్ కంపెనీ ఇండియా వారు చెప్పిన వాగ్దానాలు నేటికి 60శాతం కూడా నెరవేర్చలేదన్నారు.నునసరాళ్ళ గ్రామం నుండి పగిడిరాయి బంగారు ఘనులకు 31కెవి విధ్యుత్‌లైన్ తీసుకురావడం జరిగిందన్నారు. అయితే రైతుల అనుమతి లేకుండా ధౌర్జన్యంగా రైతుల పంట పొలాలలో విధ్యుత్ లైన్ వేయడం జరిగిందన్నారు.అదేమని రైతులు ప్రశ్నిస్తే రైతులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ఇప్పటికైన అధికారులు స్పంధించి జియో మైసూర్ సర్వీస్ ఇండియా కంపెనీ వల్ల ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కోంటున్న వాయు కాలుష్యం, నీటి కాలుష్యానికి పరిష్కారరం చూపి న్యాయం చేయాలని వారు జిల్లా అధికారులను కోరారు.

ఏఈ వివరణ: పోల్యూషన్ ఏఈ చరణ్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా జియో మైసూర్ సర్వీస్ ఇండియా కంపెనీ పరిసరాలలో పోల్యూషన్ నియంత్రించే మొక్కలు ఏర్పాటు చేయలేదన్నారు. పోలూషన్ వల్ల పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతందని అన్నారు. ఇదే విషయాన్ని జిల్లా అధికారల దృష్టికి తీసుకెళుతామన్నారు.

టి.గోకులపాడులో పెద్దదేవర వేడుకలు

క్రిష్ణగిరి,మార్చి7,ప్రభాతవార్త

మండల పరిదిలోని టి.గోకులపాడు గ్రామంలో ఈనెల 10వతేది సోమవారం నుంచి 12వ తేది బుధవారంవరకుపెద్దదేవర వేడుకలు జరుగునని గ్రామపెద్దలు,ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు.ఈ వేడుకల్లో గ్రామంలో వెలిసిన సకల దేవతామూర్తులు అయినటువంటి పెద్దమ్మ తల్లి కర్రెమ్మ,చిన్నమ్మ దేవత మూర్తులకు దేవర ఉత్సవాలు జరుగుతాయన్నారు.సోమవారం రోజు గణపతిపూజ, మొలకలపూజ,గ్రామం తరుపున విడిచిన పోతులను గ్రామం చుట్టు ఊరేగించబడును.మంగళవారం రోజు ఉదయం నుండి శాఖహార పూజలు,బచ్చాలతో నై వేద్యం,జరుగును.బుధవారం రోజు బోనాలతో అమ్మవార్లకు ప్రసాదం అనంతరం బలిదాన కార్యక్రమాలు జరుగుననన్నారు.ఈ ఉత్సవాలకు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొవాలన్నారు. వచ్చిన భక్తాదులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందని గ్రామపెద్దలు తెలిపారు.

ఎరుకల రాజేశ్వరమ్మ సేవలు ఎందరికో ఆదర్శం

నంద్యాల హస్పటల్,మార్చి 7,ప్రభాతవార్త: సమాజంలో ఆనాధలుగా ఉన్న వారి జీవితాలలో వెలుగు నింపేందుకు ఎన్నో సమస్యలు అధిగమిస్తూ మహిళలు అబలలు కాదు సబలలు అంటూ నిరూపిస్తూ ముందుకు సాగుతూ ఎందరికో ఆదర్శంగా నిలిచిన గిరిజన మహిళా.నంద్యాల జిల్లా గోస్పాడు గ్రామానికి చెందిన ఎరుకల రాజేశ్వరమ్మ తన భర్త గడ్డం సుబ్బారాయుడు ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో స్టార్ సోసైటీ స్వచ్ఛంధ సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి అలాగే ఎన్.సి.ఎల్.పి.పాఠశాల అందులో ముఖ్యంగా బాలకార్మీకులను ప్రజల్లోకి తీసుకెళ్ళడం బడిబయట పిల్లలను బడిలో చేర్పించడం,అనాధ పిల్లలు, బాక్షాటన చేస్తున్న వీధి బాలలను చదివించడం, అలాగే పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషిచేయడం,మహిళల నైపుణ్యతను గుర్తించి టైరింగ్ శిక్షణ,అల్లికలు నేర్పించి వారికి డి.ఆర్.డి.ఏ ద్వారాకుట్టు మిషన్లు ఇప్పించి మహిళలకు అండగా నిలిచిన సరోజమ్మసేవలకు గుర్తింపుగా మహిళా దినోత్సవం సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్ర అవార్డు అందజేశారు. ఇటీవలే వరద భాధితులకు హాయం చేసినందుకు ఆమెకు ఎన్.టి.ఆర్.ట్రస్ట్ ద్వారా ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. వలస వెళ్ళే పిల్లల కొరకు నివాస కేంద్రాలను ఏర్పాటు చేయడం,జాతీయ బాలకార్మకుల పురావాస సంస్థ ద్వారా ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్స్,ఆళ్ళగడ్డ, ఆహోబిళం చెంచు పిల్లల కొరకు,అలాగే బుడగజంగాల పిల్లల కొరకు రాష్ట్రంలోనే ఒకటిగా ఏర్పాట చేసి విద్యాను నేర్పించేందుకు ఆమె సేవలు కొనియాడబడినవి. ఎంతో మంది జిల్లా ఉన్నతాధికారులు అమె సేవలన గుర్తించి అవార్డులతో సత్కారించారు.రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ఆశీర్వాదంతో రాష్ట్ర బాలల హాక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలిగా చేశారు. సేవే పరమావదిగా బావించి సేవలు అంధిస్తున్న ఎరుకల సరోజమ్మకు నివసించేందుకు ఇల్లు లేక పోవడం గమనార్హం.

సంకల్ప్ పాఠశాలలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

– అన్ని కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చే ఒర్పు,నేర్పు మహిళకే సాధ్యమన్న రమ్యారెడ్డి

నంద్యాల, మార్చి 7, ప్రభాతవార్త : నంద్యాల పట్టణ బాలాజీ కాంప్లెక్సు నందు ఉన్న సంకల్ప్ పాఠశాలలో ఈనెల 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరంచుకుని శుక్రవారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంకల్ప్ పాఠశాలల అధినేత సుధాకర్, అధినేత్రి రమ్యారెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అతిథులు, మాతృమూర్తులకు రంగవల్లులు, పుష్పాలతో, సెల్ఫీఫోటో బోర్డులతో ఘనస్వాగతం పలికారు. రమ్యారెడ్డి ఆధ్వర్యంలో వినోద, క్రీడాపోటీలు, అంత్యాక్షరి, పాటల పోటీలు. నృత్యపోటీలతో పాఠశాల ప్రాంగణమంతా కోలాహాలంతో పాటు సందడి నెలకొంది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆలపించిన గేయాలు, స్కిట్స్, మహిళా గొప్పతనాన్ని ఔదార్యాన్ని చాటుతూ అందరినీ అబ్బురపరిచాయి. రమ్యారెడ్డిని పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రమ్యారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఇంటబయట ఓర్పు, నేర్పుతో శ్రమిస్తూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర గణనీయమైనదన్నారు. తల్లిగా, చెల్లిగా, అక్కగా, బిడ్డగా, కోడలిగా, అత్తగా ఇలా ఎన్నో పాత్రలతో బాధ్యతగా తన కర్తవ్యాన్ని నెరవేర్చేదే స్త్రీమాత్రమే అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

13వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానం

పత్తికొండ,మార్చి 7,ప్రభాతవార్త: పట్టణ సమీపంలో ఉన్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు ఐదవ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష గడువు ఈ నెల 13వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పెంచిందని కావున అర్హత పొందిన విద్యార్థినీలు ఆన్‌లైన్లో అప్లై చేసుకోవచ్చునని పాఠశాల ప్రిన్సిపల్ కె.సుబ్బలక్ష్మి తెలిపారు. ఈ నెల 6వ తేదీ ఉన్న ప్రవేశానికి మరో అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని దీనిని 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

కాపరులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మంత్రాలయం,మార్చి 7,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న కాటికాపరులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆసంఘం నాయకులు గిడ్డయ్య సురేష్ అన్నారు. శుక్రవారం కాటికాపరులను ప్రభుత్వ ఉదో్యగులుగా గుర్తించాలని కోరుతూ టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11వ తారీఖున విజయవాడలో కాటికాపరుల మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు.అన్ని రకాల ప్రజలను గుర్తిస్తున్న ప్రభుత్వం మా కాటికాపరులను మాత్రం గుర్తించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కాటికాపరులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.నాలుగో తరగతి ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించాలన్నారు.వయసు మీరిన వారికి రూ.8000 పెన్షన్ మంజూరు చేయాలన్నారు.వృత్తిదారులకు రెండు ఎకరముల భూమిని కేటాయించాలన్నారు.ఇంటి స్థలాలను కూడాఇచ్చి ఆదుకోవాలన్నారు.కావున 11న జరిగే మహాధర్నాలో అధిక సంఖ్యలో కాటికాపరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు,అనిల్,దేవపుత్ర,విజయ్, యేసుబాబు,యాకోబు, దేవిడ్,బద్రి, ఇస్సాకు,వీరేష్,చిన్న తిక్కన్న,హనుమంతు,అశోక్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రీభూసర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా లలిత కుమారి

పెద్దకడుబూరు,మార్చి 7,ప్రభాతవార్త : రీభూసర్వే పెద్దకడుబూరు మండల డిప్యూటీ తహశీల్దార్‌గా లలిత కుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు నుండి బదిలీపై పెద్దకడబూరుకు రెగ్యులర్ రీ భూసర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆమె విలేకర్లకు తెలిపారు. పెద్దకడుబూరు మండలంలో ఇప్పటికే 16గ్రామాల్లో రీ భూసర్వే జరిగిందని ప్రస్తుతం నౌలకల్‌లో రీభూసర్వే పనులు జరుగుతున్నాయని ఇంకా ఒకటిరెండు గ్రామాలు మాత్రమే పెండింగ్ ఉన్నాయని నౌలకల్‌లో రీభూసర్వే పనులు ముగిసిన వెంటనే మిగతా గ్రామాల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. రీభూసర్వే పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని రైతులు తమ పొలాలకు సంబంధించిన సమస్యలుంటే రీభూసర్వేకు వచ్చిన అధికారులకు తెలపాలన్నారు.

గాదిలింగేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు

హాలహర్వి, మార్చి07, ప్రభాతవార్త; మండలంలోని గూళ్యం గ్రామంలో శ్రీ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవాల సందర్భంగా శుక్రవారం గాదిలింగేశ్వరస్వామి తాత్కాలిక హుండీ లెక్కింపు చేపట్టారు. ఇందులో గాదిలింగేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.2.99 లక్షలు వచ్చినట్లు ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ విలేకరులకు తెలిపారు. ఈ డబ్బును రథోత్సవ ఖర్చులకు, దేవాలయంలో భక్తులకు తాగునీటి సౌకర్యం, నిత్యాన్నదాన కార్యక్రమానికి, ఆలయం అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ధన్యవాదాలు

: వాల్మీకి యువ నాయకులు

హోళగుంద 07మార్చి ప్రభాతవార్త: నిన్నటి రోజున అసెంబ్లీ సమావేశాల్లో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితా అంశంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అని కోరడమైనది. వాల్మీకి బోయ ఎస్టి రిజర్వేషన్ సమస్యపై సానుకూలంగా స్పందించిన స్పీకర్ రఘురాం కృష్ణంరాజు స్పందించడం జరిగింది అని అదేవిధంగా మంత్రి అచ్చెన్న నాయుడు కూడా ఈ సమస్యపైన స్పందించి కేంద్ర రాష్ట్ర పెద్దలతో చర్చించి వాల్మీకి బోయలకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే అంశంపై టీడీపీ పార్టీ సీనియర్ సభ్యులు మరియు అసెంబ్లీ చీఫ్ కాలవ శ్రీనివాసులు ఎప్పటికప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పెద్దలతో చర్చిస్తున్నారని తెలపడం జరిగిందన్నారుఈ సందర్భంగా శుక్రవారం హోళగుంద మండల కేంద్రంలో వాల్మీకి యువ నాయకులు పెద్దహ్యాట పి.శ్రీరంగ రాయి సిద్దు వందవగిలి తిమ్మప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి బోయ పడుతున్న కష్టాలను చూసి వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని వాల్మీకి జాతి తరపున అసెంబ్లీలో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడినందుకు వాల్మీకి బోయ జాతి తరపున పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారు మాట్లాడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో వాల్మీకి బోయలు ఎస్టీలుగా మరికొన్ని జిల్లాలలో బీసీలుగా ఉండడం ఏంటి అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది ఎందుకంటే రాష్ట్రంలో ఏ కుల వృత్తి లేని ఏకైక కులం ఏదైనా ఉంది అంటే అది వాల్మీకి బోయలు మాత్రమే కాబట్టి ఎస్టీ రిజర్వేషన్ వాల్మీకి బోయలకు కల్పిస్తే అన్ని రకాల వాల్మీకి బోయలకు న్యాయం చేసినట్టు అవుతుందని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలిగేశ్ మల్లి తదితరులు పాల్గొన్నారు

శాంతిరం ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు..

పాణ్యం 07మార్చి ప్రభాతవార్త: శాంతిరాం ఫార్మసీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి శాంతిరాం విద్యాసంస్థల అధినేత మిద్దె శాంతి రాముడు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధ రంగంలోఉన్నటువంటి ఆర్టిపిసిఎల్ ఇంటిలి జెన్సీ ఉపయోగించి మరి నావిస్కరణలో చేయాలని తెలిపారు ప్రొఫెసర్ రాజు దహియా అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెషనల్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఈ ఇండో అరేబియన్ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులందరూ ఔషధాలు ఉపయోగించి రోగి సంరక్షణ కొరకు మరి నావిస్కరణ చేయాలన్నారు డాక్టర్ గౌర వ ప్రొఫెసర్ అజ్విన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మాట్లాడుతూ మందుల తయారీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ సదస్సులో పాల్గొడానికి 28 ఫార్మసీ కళాశాల నుంచి సుమారు 1000 మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం ఈ సదస్సు నందు తమ పరిశోధన అంశం గుర

పరిశ్రమల ఏర్పాటుకు మహిళలు ముందుకు రావాలి

: బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
: యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ మెగా ఔట్ రీచ్

కర్నూలు, మార్చి 07, ప్రభాతవార్త : ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు) ల ఏర్పాటుకు మహిళలు ముందుకు రావాలని, బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మహిళలకు సూచించారు. శుక్రవారం మౌర్య ఇన్ హోటల్ పరిణయ హాల్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన మెగా ఎంఎస్ఎంఈ మెగా ఔట్ రీచ్ ప్రోగ్రాం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలను పొంది అభివృద్ధి పొందాలని కలెక్టర్ మహిళలకు సూచించారు. అలాగే మహిళల అభివృద్ధికి బ్యాంకులు చేయూత ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు..రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..యూనియన్ బ్యాంక్ ఎంఎస్ఎంఈ మెగా ఔట్ రీచ్ కార్యక్రమం ద్వారా యువత,మహిళలను పారిశ్రామిక రంగం వైపు ప్రోత్సహించడం అభినందనీయం అని కలెక్టర్ పేర్కొన్నారు..బ్యాంకు రుణాలు పొందిన తర్వాత వాటిని తిరిగి చెల్లించడం లోనూ క్రమశిక్షణ అవసరం అని కలెక్టర్ మహిళలకు సూచించారు..మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అని కలెక్టర్ పేర్కొన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దాదాపు రూ.130 కోట్ల రుణాలు, ఇతర లబ్ధికి సంబంధించి మెగా చెక్కులను మహిళలకు అందచేయనున్నామని కలెక్టర్ వివరించారు.. ఈ సందర్భంగా ఎస్.హెచ్.జి. గ్రూపులకు మంజూరైన రుణాలు రూ.35 కోట్ల కు సంబంధించి మెగా చెక్కును కలెక్టర్ మహిళా సంఘ సభ్యులకు అందచేశారు.అలాగే వివిధ పథకాల కింద రుణాలకు సంబంధించి మంజూరు ఉత్తర్వులను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ నరసింహారావు, జనరల్ మేనేజర్ సుధాకర్ రావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అరుణ, మెప్మా పిడి నాగ శివ లీల, ఏపీఐఐసీ జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

600 మొబైల్ ఫోన్లు రికవరీ ఫిర్యాదుదారులకు అందించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, మార్చి 7, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా పోలీసులు చోరీకి గురైన 600 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. శుక్రవారం కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 600 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లు ను బాధిత ప్రజలకు అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. ఈ రోజు కర్నూలు పోలీసులు 600 (విలువ రూ. 1 కోటి 20 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. ప్రజలు రైల్వేస్టేషన్లు, జాతరలలో , స్కూల్స్, కళాశాలలో మొబైల్స్ ను పొగోట్టుకుంటున్నారన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, చెన్నై, హైదరాబాద్ , పలు

జిల్లాల నుండి రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును, ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్లో పొగోట్టుకున్న మొబైల్ ఐఎంఈ వివరాలు తెలియజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఏలాంటి రుసుము చెల్లించకుండా ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సెల్ ఫోన్ పొగోట్టుకున్న బాధితులు రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీ గారికి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, సిఐలు తేజ మూర్తి, అబ్దుల్ గౌస్, రామయ్యనా యుడు, నాగరాజా రావు, సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పాల్గొన్నారు.

మహిళలు సర్వ శక్తిమంతులు

నంద్యాల మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి

జన్మత: స్త్రీలు శక్తిమంతులు, సమర్ధవంతులని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. శుక్రవారు కలెక్టరు చాంబర్లో అంతర్జాతీ మహిళా దినోత్సవ సందర్భముగా పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా అమె విలేకర్లతో మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు అత్మాబిమానము కలిగి ఉంటార మహిళలు సర్వశక్తివంతులని కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగంలో వున్నా వ్యాపసార ,రాజకీయ ఇతర రంగాల్లో స్థిరపడాలన్నాఅయా రంగాల్లో ఉత్తమ వి.యాలు సాదించాలని మనస్పూర్థిగా కోరుకుంటున్నానన్నారు. నిరే ్దశించినే చిన్న పనైనా ప్రణాళిక బద్ధంగానిర్వహించి 100గతము విజయం సాదించి గలిగేసత్తా వారిలో ఉంటుందనికలెక్టరు తెలిపారు. ప్రతి స్త్రీ ఏదైనా రంగంలో పట్టుసాదించాలంటే సంబందిత అంశంపై లోతైన విశ్లేషణ ఉండడముతో పాటు పదిమందికి స్పూసర్థినిచ్చే విదముగా ప్రశ్నించేతత్వం కలిగి ఉండాలన్నారు.సమాజములో స్థిరపడిన మహిళ పారిశ్రామిక వేతలు వారు ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాది కల్పించే రీతిలో ఉండాలని కలెక్టరు అ అకాంక్షించారు. నేటి తరం పిల్లలకు కూడా మంచి భవిషత్తే ఇవ్వాల్సిన బాధ్యత కూడా స్త్రీలపైనే ఉందని కలెక్ టరు అన్నారు.పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడముతో పాటు ఉన్నత శిఖరాలను అదిరోహించి పదిమందికి స్పూర్థిదాయకంగా ఉండేలా విద్యార్థులను అడపిల్లలనుపెంచగలిగే స్థితికి మహిళలు రావాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.మగపిల్లవాడు అడపిల్ల అనే తారతమ్యం లేకుండా సమాన స్థాయిలో పెంచి ఉత్తమ పౌరులుగా దేశ రాష్ట్ర భవిషత్తులోచక్కటి బాగస్వామ్యం పంచేలా పెంచాలని కలెక్ టరు సూచించారు.కొన్ని సందర్భాల్లో మహిళలు అణగద్రొక్కబడి సమస్యలను చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి వారికి కూడాసమాజం సహయం అందించే స్థితిలో ఉండాలన్నారు. లింగ వ్యవస్థతపై చట్టాలు ఉన్నప్పటికి నిరాశ్రయులైన అనాద పిల్లలకి సమగ్ర శిశు సంరక్షణ కేంద్రాల ఉన్నాయని కలెక్టరు తెలిపారు

సెలవుదినాల్లో సైతం పన్నులు చెల్లించవచ్చు

– శని, ఆదివారాల్లో పన్ను వసూలు కేంద్రాలు తెరిచే ఉంటాయి
– నగరపాలక మేనేజర్ చిన్నరాముడు

కర్నూలు మున్సిపల్, మార్చి 7, ప్రభాతవార్తః

నగరపాలకకు చెల్లించాల్సిన పన్నులను సెలవుదినాల్లో సైతం ప్రజలు చెల్లించవచ్చని నగరపాలక సంస్థ మేనేజర్ యన్ చిన్నరాముడు శుక్రవారం తెలిపారు. శని, ఆదివారంతో పాటు ప్రతిరోజు సాయంత్రం అదనంగా ఒక గంట 6 గంటల వరకు పన్ను వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర ప్రగతికి పన్నులే కీలకమని ఆస్తి, నీటి పన్నులను చెల్లించి ప్రజలందరు సహకరించాలని మేనేజరు కోరారు.

తండ్రి కూతురుల మిస్సింగ్

కోవెలకుంట్ల మార్చి 7,ప్రభాతవార్త

కోవెలకుంట్ల పట్టణంలోని అటోనగరుకు చెందిన వుశేని బాబు, కూతురు దాత్రి కనిపించడము లేదని బార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయనతెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని అటో నగరులో నివాసముంటున్న వుశేని బాబు కూతరు దాత్రి ఈనెల 3వ తేది నుండి ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని బార్య దస్తగిరమ్మ పిర్యాదు చేయడముతో మిస్సింగ్ కేసు నమోదు చేశామని అయన చెప్పారు.

సూదేపల్లిలో అగ్నిప్రమాదం.. రూ.3లక్షల ఆస్తినష్టం

– మునగపంట,డ్రిప్ పరికరాలు, మోటర్లు, స్టార్టర్‌బాకు ్సలు, సొప్ప,వరిగడ్డి వాము,విద్యుత్ వైరు అగ్నికి ఆహుతి

వెల్దుర్తి,మార్చి7,ప్రభాతవార్త : మండల పరిధిలోని సూదేపల్లి గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోని రైల్వేగేట్‌ల వద్ద ఉన్న గ్రామానికి చెందిన రమణారెడ్డి, పుల్లారెడ్డి, భూమిరెడ్డి పొలాల్లో మంటలు చెలరేగాయి.హైవే నుంచి గ్రామంలోకి వచ్చే రహదారిలో రైల్వేగేట్ సమీపంలోని వీరి పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదంతో వీరికి నష్టం వాటిల్లింది. మునగపంట, డ్రిప్ పరికరాలు,మోటర్లు,స్టార్టర్‌బాకు ్సలు,3 ట్రాక్టర్ల సొప్ప,1 ట్రాకటర్ వరిగడ్డి వాము,విద్యుత్ వైరు,ట్రాన్స్‌ఫార్మర్ అగ్నికి ఆహుతి అయ్యాయి.సమీప పొలాల వారు గ్రామస్తులు ఆ మంటలను ఆర్పే ప్రయత్నం చేసిన వారి ప్రయత్నం ఫలించక పోవడంతో రైతులకు సమాచారం ఇచ్చి డోన్ ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చారు.దీంతో వారు డోన్ ఫైర్‌స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రంగస్వామిగౌడ్,సిబ్బందితో సంఘటన ప్రదేశానికి చేరుకొని మంటలను ఆర్పారు.ఈ ప్రమాదంలో తమకు దాదాపు రూ.3లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు రైతులు ఆవేదన చెందారు.ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియలేదన్నారు.

గోడల మీదనే .. ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకాలు ..!

- క్వాటర్‌పైన రూ.20,ఫుల్ బాటిల్‌పై రూ. 10లకు విక్రయాలు..!
- కూటమి పాలనపై విమర్శలు గుప్పిస్తున్న మందు బాబులు
- ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తాం - ఎక్సైజ్ సి.ఐ ఎం. మంజుల

కోడుమూరు,మార్చి 7, ప్రభాతవార్త ః కోడుమూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలల్లో గత పది రోజుల నుంచి మద్యం అమ్మకాలకు రెక్కలొచ్చాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం మద్యం రేట్లను పెంచిన విషయం తెలిసిందే. ఆ సాకును ఆసరాగ చేసుకొన్న సిండికేట్ మద్యం వ్యాపారస్థులు మద్యం ధరలను అమాంతంగా పెంచి సొమ్ము చేసుకుంటున్న విషయం ఆలస్యంగా వెలుగు రావడం గమనార్హం. మద్యం దుకాణాలల్లో లభించే అన్ని బ్రాండ్లపైన ధరలు పెంచడంతో మద్యం ప్రియులుంతా కూటమి పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక్కడున్న టీడీపీ,వైసీపీలు సిండికేట్‌గా ఏర్పడి మద్యం ధరలపై కంట్రోల్ లేకుండా చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రశ్నించే విపక్ష పార్టీ అధికార పార్టీతో జతకట్టడంతోపాటు వీరికి ఎక్సైజ్ అధికారులు తోడై మద్యం ధరలకు అడ్డుఅదుపుల్లేకుండా పోయ్యావనే వాదనలపై మందు బాబులు పెదవిరుస్తున్నారు. వీరి నిర్వాహకంతో కూటమి ప్రభుత్వ నిబంధనలను గాలికొదిలాశారన్న విషయం ఇకడున్న మద్యం దుకాణాలు నిదరస్నంగా మారాయని చెప్పవచ్చు. ఇకడున్న మద్యం దుకాణదారులంతా వాటి పక్కనే ఎలాంటి అనుమతి ల్లేకుండా యథేశ్చగా కౌంటర్లను ఏర్పాటు చేసుకొని మందు బాబుల జేబులు ఖాలీ చేసేంత వరకు వారికి విడిది ఏర్పాటు చేయడం శోచనీయం. అంతే గాక వారి దుకాణాల ముందు వారిస్థలాలు కాక పోయిన అక్కడ నీళ్ల ప్యాకెట్ల వ్యాపారాలు కొనసాగించి వారి నుంచి రోజు వారి అద్దెలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ దొపిడి ఇలా ఉంటే ఇటీవల ప్రభుత్వం మద్యం రేట్లను పెంచడంతో ఇదే అదునుగా చేసుకున్న మద్యం వ్యాపారులు ఫుల్ బాటిల్‌పై పది రూపాయలు,క్వాటర్ బ్యాటిల్స్‌పై రూ.20ల చొప్పున అమ్మకాలు చేయడంపై మందు బాబులు లబోదిబోమంటున్నారు. ఈ బాదుడు మండల కేంద్రమైన కోడుమూరులో ఉండే మద్యం దుకాణాలల్లో వాయింపు ఇలా ఉంటే ఇక గ్రామ స్థాయిలో ఉన్న బెల్టు షాపుల నిర్వాహుకుల బాదుడు మరింత రెట్టింపు వాయింపులతో మందు బాబుల జేబులకు చిల్లులు ఏర్పడుతున్నాయన్న గోడను వినిపించడం కొసమెరుపు.

గోడలపైనే .. ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకాలు ః స్థానిక మద్యం దుకాణాల దగ్గర గోడలపైనే ఎమ్మార్పీ రేట్లకే మద్యం విక్రయాలు చూపించే రాతలు గోడలకే కనిపిస్తున్నాయి తప్ప ఆచరణలో ఆ రాతలకు బిన్నంగా మద్యం అమ్మకాలు జరగడం శోచనీయం. దీంతో ఇక్కడి వ్యాపారుల నిర్వాహకంతో అన్ని మద్యం బ్రాండ్లపై అధిక రేట్లకు విక్రయించడంతో మందు బాబులు బహిరంగంగా ఆరోపణలు గుప్పిస్తున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం ః కోడుమూరు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉండే మద్యం దుకాణాలల్లో మద్యంను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారాలపై తమకు ఫిర్యాదు చేస్తే వెంటనే వాటిపై శాఖా పరమైన కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సి.ఐ ఎం.మంజుల హెచ్చరించారు. ఈ మేరకు ఆమె శుక్రవారం స్థానిక రాజేంద్ర వైన్ షాపుపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె ఆ దుకాణంలో మద్యం అమ్మకాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అక్కిడి మద్యం నిర్వాహకులపై మాట్లాడారు. ప్రభుత్వం పెంచిన ధరలపై తప్పని సరిగా దుకాణాల దగ్గర నోటీసులు అంటించాలని సూచనలు చేశారు. అనంతరం ఇక్కడ అనుమతిల్లేకుండా ఏర్పాటు చేసిన మద్యం కౌంటర్‌ను మూయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బీర్లకు,రూ.99 బ్రాండ్‌కు,ఏదైన ఫుల్ బ్యాటిల్స్‌కు ధరలు పెరగలేదన్న వాటి ధరలన్నీ యదాతథంగా ఉంటాయన్నారు. ఇక మిగిలిన అన్ని బ్రాండ్లపై పది రూపాయల చొప్పున ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయాలు జరపాలని నిబంధనలను వ్యతిరేకిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నేడు తహశీల్దార్ కార్యాలయంలో ఎంఎల్ఏ ప్రజా దర్బార్

: హాజరు కానున్న శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి
: మున్సిపాలిటి, మండల ప్రజా సమస్యల పరిష్కర వేదిక

ఆత్మకూరు,మార్చి07, ప్రభాతవార్త:

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ ప్రతి మండలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేధికగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నేడు ఆత్మకూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఆత్మకూరు మండల, మున్సిపాలిటి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, మార్చి7, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణానికి చెందిన డాకు ్యమెంట్ రైటర్ రామకృష్ణను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మోకాలి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెలే ్య కాటసాని రామిరెడ్డి శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి రామకృష్ణను పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెలే ్య కాటసాని రామిరెడ్డి వెంట నామాల మహేష్, కుమ్మరి శివయ్య, అనిల్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కీలక సమయం..అలసత్వం వద్దు..

:–పది పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలి..
:–సమగ్ర శిక్ష పియంయం రాష్ట్రా కో–ఆర్డినేటర్ ఛాయంద్రకుమార్..

కోసిగి, మార్చి 7, ప్రభాతవార్త

సమగ్ర శిక్ష రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ ఛాయంద్రకుమార్ కొద్దిసేపు ఉపాధ్యాయుడయ్యారు..కోసిగిలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు పాఠాలు బోధించారు.. వారి సామర్థ్యాన్ని పరిశీలించేందుకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.. ఇష్టపడి చదివాలన్నారు.. ముఖ్యంగా ఇది కీలక సమయమని, అలసత్వంవద్దని పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలన్నారు.. శుక్రవారం సాయంత్రం కోసిగి మండలం ఏపి మోడల్ స్కూల్‌ను రాష్ట్ర కో ఆర్డినేటర్ ఛాయంద్రకుమార్ ఆకస్మికంగా తనిఖీ సందర్భంగా ఈ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. మార్చి 17వ తేది నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను రాష్ట్ర కో ఆర్డినేటర్ స్వయంగా పరిశీలించారు.. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారి మేధా శక్తిని పరిశీలించారు.. డిజిటల్ బోర్డుపై గణితం, సోషల్ స్టడీస్‌కు సంబందించి విద్యార్థులతో సమాధానాలు రాయించారు.. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష రాష్ట్ర కో ఆర్డినేటర్ ఛాయంద్ర కుమార్ మాట్లాడుతూ రానున్న పది రోజులు అత్యంత కీలక సమయమని, విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే పదో తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయడంతో పాటు వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వంద శాతం ఫలితాలు సాధించేందుకుకృషి చేయాలని కోరారు.. ఏ విషయాన్ని చదువుతున్నా 360 డిగ్రీ కోణంతో అధ్యయనం చేయాలని అప్పుడే నేర్చు కున్న విషయాలు ఇప్పటి పరీక్షలకే కాకుండాజీవితాంతం ఉపయోగపడు తాయని సూచించారు..విద్యార్థి సమాజంలో ఉత్తమ పౌరుడిగా ఎదగాలంటే తల్లిదండ్రుల కంటే ఎక్కువ బాధ్యత టీచర్లదేననివారే గురుతర బాధ్యతను వహించాల్సి ఉంటుందన్నారు.. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదో తరగతి పరీక్షలేనన్నారు..ఈ కార్యక్రమంలో ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డి, జీసీడి స్నేహలత, కౌన్సిలర్ జనార్థన్ రాజు, ఏంఈవో–2 శోభా రాణి, వార్డెన్ భారతీబాయి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

బహిర్భూమికివెళ్లి ప్రమాదవశాత్తు కెసిలోపడ్డ విద్యార్థి

: కేకలువేయడంతో.. పరుగునవెళ్లి కాపాడిన యువకులు

పగిడ్యాల, మార్చి 7,ప్రభాతవార్త : బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి కెసికెనాల్‌లో పడికొట్టుకని వెళ్తూ కెసి కెనాల్ బెడ్డుపట్టుకొని ప్రణాపాయస్థితిలో విద్యార్థి కేకలు వేయడంతో వాటిని విన్న స్థానికులు పరుగున వెళ్లి తాడు సహాయంతో విద్యార్థిని వడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడిని సంఘటన నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌కు సమీప గ్రామాల విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యశ్షించేందుకు రోజు వచ్చివెళ్తుంటారు. ప్రాతకోటకు చెందిన ప్రేమ్‌ప్రణీత్‌గౌడు 8వతరగతి ఏపి మోడల్‌స్కూల్‌లో చదువుతున్నారు. శుక్రవారం ప్రేమ్ ప్రణీత్‌కు బహిర్భూమికి రావడంతో స్కూల్ వెనకబాగంలో ఉన్న కెసి కెనాల్ వద్దున బహిర్భూమికి కూర్చోని శుభ్రంచేసుకునేందుకు కెసికెనాల్‌లోకి దిగాడు. ఈ నేపథ్యంలో ప్రమాదవశాత్తు కాలుజారి కెసికెనాల్‌లో పడికొట్టుకొని వెళ్తూ కెసి కెనాల్ బెడ్డును పట్టుకుని ప్రణాపాయస్థితితో కేకలు వేశారు. బీరవోలు బ్రిడ్జిపైవున్న వెల్డింగ్ చేసుకుంటూవున్న బాలీశ్వరయ్య, గోపాల్, రమేష్ వలీ గమనించి హుటాహుటీన పరుగెత్తుకుంటూ వెళ్లి తాడుసహాయంతో విద్యార్థిని వడ్డుకు చేర్చారు. భయంతో వణికిపోతూ నాకు ఈత రాదు మీరు వచ్చి తనప్రణాలు కాపాడారు లేకుంటే నానే చనిపోయేవాడిని అనీ చేతులెత్తి మొక్కారు. విద్యార్థి ప్రేమ్‌ప్రణీత్‌గౌడును తీసుకుని స్కూల్ దగ్గర వదిలిపెట్టి వెళ్లారు. స్కూల్‌లో పనిచేస్తున్న సిబ్బంది కెసికెనాల్‌లో పడికొట్టుకుని పోతున్న విద్యార్థిని కాపాడినందుకు వాకి అభినందనలు తెలిపారు. ఏపి మోడల్ స్కూల్‌లో లెట్రీన్లులేవా ఎందుకు కెసికెనాల్‌కు వచ్చావనీ ఆరాతీయగా లెట్రీన్లకు తాళంవేయడంతో బహిర్భూమికి కెసికెనాల్ వడ్డుకు కూర్చోవడానికి వచ్చాననీ బహిర్భూమి అనంతరం శుభ్రంచేసుకునేందుకు వెళ్లగా కాలుజారి ప్రమాదవశాత్తు కెసికెనాల్‌లో పడ్డాననీ భయంతో వణికిపోతే విద్యార్థి సమాధనం చెప్పారు. స్థానికులు విద్యార్థి కేకలు వని పరుగునవెళ్లి తాడు సహాయంతో విద్యార్థి ప్రాణాలు పాడారనీ, లేనిచో ఘోర ప్రమాదం జరిగేదనీ కావున ఈలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా లెట్రీన్లకు వేసిన తాళాలు తొలగించి విద్యార్థులను బహిర్భూమికి బయటకు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలనీ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

మిడుతూరు మార్చి 7 ప్రభాతవార్త:

మండలంలోని కాజీపేట గ్రామానికి చెందిన మధు కిరణ్ అశోక్ అనే వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈసంఘటన గ్రామం వెలుపల జరగగా గమనించిన స్థానికులు బాధితున్ని మిడుతూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. డాక్టర్లు తిరుపతి, సాయిసుధా, నర్సింగ్ అధికారి మూర్తుజావలి వెంట నే బాధితునికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం కర్నూలు కు తరలించారు. ఈసంఘటనకు కారణాలు తెలియాల్సి ఉంది.

10న మూల పెద్దమ్మ ఆలయంలో వేలం పాటలు

గడివేముల, మార్చి07, ప్రభాతవార్త;

ఈనెల 10వ తేదీన మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ మూలపెద్దమ్మ అమ్మవారి జాతర సందర్భంగా తలనీలాల సేకరణకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు. స్థానిక దేవాలయ ఆవరణలో వేలం పాటలు ఉంటాయన్నారు. మూలపెద్దమ్మ అమ్మవారి జాతర నెల రోజుల పాటు జరుగుతుందని, తలనీలాల సేకరణకు ఆసక్తి గల వారు వేం పాటల్లో పాల్గొనవచ్చన్నారు. దేవస్థాన నిబంధనలకే పాటదారులు కట్టుబడి ఉండాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారిని వేలంపాటల నుంచి తొలగిస్తామన్నారు.

డ్రైనేజి కాల్వల పూడికతీత పనులపై.. పట్టణ ప్రజల హర్షం

: నీళ్లితోట్ల వీధిలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి
: ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు

ఆత్మకూరు,మార్చి07,ప్రభాతవార్త: పట్టణ ప్రజలకు డ్రైనేజి కాల్వలో పేరుకపోయిన పూడికతీత పనులను చేపట్టిన మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు ఆద్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 5వ వార్డు పరిధిలోని నీళ్లితోట్ల వీదిలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నో రోజు లనుంచి డ్రైనేజి కాల్వలో పేరుకపోయిన పూడికతీత తోలగించే విదంగా మున్సిపల్ కార్మికులతో పనులను చేపట్టే విదంగా పర్యవేక్షణ కొనసాగించారు. ముఖ్యంగా నీళ్లితోట్ల కాలనీ ప్రజలకు మౌళిక వసతులు కల్పించే విదంగా మున్సిపల్ అధికార యంత్రాంగం అడుగులు వేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వార్డు ప్రజలకు మున్సిపాలిటి సేవలను విస్తృతంగా కొనసాగించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు వివరించారు. బ్లీచిం